18 సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 3 జనవరి 2025
పేజీలు : 11

## విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి



### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్‌జిల్లా ప్రతి నిధి, మేజర్‌న్యూస్ (జన వరి 02)ః జిల్లాలో కొత్త మెనూ ప్రకారం, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము కలెక్టర్ చాంబర్ లో ఎస్సి, బిసి, మైనార్టీ , గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో మిగతా 3లో



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, టిపిసిసి సభ్యులు రాచమల్ల సిద్దేశ్వర్. - మేజర్ న్యూస్, రంగారెడ్డి జిల్లా

### బడికి ఆలస్యమైనందుకు

## రూ.500 ఫైన్

### కొందుర్గు ఎస్సీ గురుకుల పాఠశాలలో ఘటన




ఆలస్యంగా వచ్చిన విద్యార్థుల గేటు బయట కూర్చున్న దృశ్యం

కొందుర్గు, మేజర్ న్యూస్( జనవరి 02) : క్రిష్టమస్ పండుగ సెలవులు ఉండడంతో విద్యార్థులు తమ సొంత ఊరికి వెళ్ళారు. క్రిష్టమస్ పండుగ ముగియడంతో తిరిగి కొందుర్గు ఎస్సీ గురుకుల పాఠశాలకు గంట ఆలస్యం వస్తే పాఠశాల ప్రిన్సిపల్ కుర్షిద్, పాఠశాల సిబ్బంది ఆలస్యంగా వచ్చిన ప్రతి విద్యార్థి వద్ద నుండి రూ. 500 లు ఫైన విధిస్తూ దర్జాగా వసూళ్ళకు పాల్పడుతున్నారు. ఇదేంటని ప్రశ్నించిన వారికి మీ పిల్లలను పాఠశాల సమయానికి పంపలేదు కాబట్టి వసూళ్ళు చేస్తూన్నాం. మాతో వాధిస్తే గురుకుల పాఠశాలలో అనుమతించము ఇంటికి తీసుకెళ్ళండి అంటూ హుకుం జరీ చేసేంత పని చేశారు. అక్కడి ప్రిన్సిపల్ ఈ ఘటనతో ఒక్కసారీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆంధోళన చెంది తమ పిల్లల కోసం మాకర్మ అని 1000 అడిగిన ఇస్తామంటూ రూ.500లు కొంతమంది చేతికి అందించగా మరికొంత మంది ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా క్లాస్ టీచర్లకు అందించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఉపాద్యాయులు నిర్లక్ష్యంవహిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మండి పడుతున్నారు. మిగతా 2లో

### మేడ్చల్ ఎక్సైజ్ శాఖకు

## రూ.6.20 కోట్ల ఆదాయం

- మందు బాబులకు కిక్కే కిక్కు
- న్యూ ఇయర్ వేడుకల్లో ఏరులై పారిన మద్యం
- సమయం పెంపుతో భారీగా అమ్మకాలు

3 లో







పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి స్వాగతం పలు కుతూ... మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31వ తేదిన జరిగిన వేడుకల్లో మద్యం ఏరులై పారింది. కొత్త ఏడాది మేడ్చల్ మండలంలో మందు బాబులు మత్తుగా స్వాగతం పలికారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా డిసెంబర్ అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు తెరిచి ఉండటంతో అధిక మొత్తంలో మద్యం విక్రయాలు జరిగాయి. మద్యం అమ్మకాల సమయాన్ని సర్కారు సడలించడంతో మద్యం ప్రియులు తెగ తాగేశారు. మూడు సీసాలు, ఆరు గ్లాసులతో చీర్స్ కొట్టుకుంటూ ఎంజాయ్ చేశారు. దీంతో రికార్డు స్థాయిలో మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మద్యం అమ్మకాలలో రూ.ఆరు కోట్ల ఇరవై లక్షల ఆదాయం వచ్చిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి తెలిపారు. ఈ నూతన సంవత్సర వేడుకలను ఫుల్ జోష్ తో జరుపుకున్నారు. డిసెంబర్ 29,30,31 తేదీల్లో మేడ్చల్ మండలంలో రూ. ఆరు కోట్ల ఇరవై లక్షల రూపాయల విలువైన మద్యం అమ్మకాలు జరి గాయి. ఈ మూడు రోజులలో అబ్కారి శాఖకు దండిగా ఆదాయం సమ కూరింది. మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 2) :

## క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

### - నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి



కడ్తాల్, మేజర్ న్యూస్ ( జనవరి 02) : రాష్టంలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డిలు అన్నారు. క్రీడాకారులంతా తమలోని ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణించాలని వారు కోరారు. మిగతా 2లో



## బడికి ఆలస్యమైనందుకు
# రూ.5000 ఫైన్


అనారోగ్యంతో మంచపై ఉన్న విద్యార్థి


ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కుర్షిద్

**మొదటిపేజీ తరువాయి...**
ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి విద్యార్థుల భవిష్యత్తు కోసం గురుకులాలను బాగు చేస్తుంటే ఇలా తులసి వనంలో గంజాయి మొక్కలా కొందరు గురుకులాలను అబాసుపాలు చేయడానికి ఇలా వివరించడంపై పలువుర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురుకులాలో ఇష్టానుసారంగా బూతులు తిగుతూ విద్యార్థులను లెక్కచేయకుండా మాట్లాడే పాఠశాల ప్రిన్సిపల్ ను వెంటనే భర్తరఫ్ చేయాలని విద్యార్థుల సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మెస్ చార్జీలు పెంచి విద్యార్థులకు సరియైన సౌకర్యాలు కల్పిస్తుంటే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల ప్రిన్సిపల్ కుర్షిద్ తీరును జిల్లా విద్యాశాఖ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.

## క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం కడ్తాల్ ప్రీమియర్ లీగ్ 3 క్రికెట్ టోర్నమెంట్‌ను డిసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి తన తండ్రి నారాయణరెడ్డి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ఎంపి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లురవి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ యువకుల్లో నూతన ఉత్సహం నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. క్రీడా యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు గ్రామీణ ప్రాంతాలలో క్రీడా నైపుణ్యం చేపట్టి క్రీడాకారులను ప్రభుత్వం అభినందిస్తుందని తెలిపారు. క్రీడలకు సహకరిస్తున్న శ్రీనివాస్ రెడ్డి ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా ముదిరాజ్, గిరిజన సంఘం నాయకులు హన్మ నాయక్, కాంగ్రెస్ నాయకులు బీక్యా నాయక్, బీచ్యానాయక్, మార్కెట్ డైరెక్టర్ నరేష్ నాయక్, నాయకులు చేగూరి వెంకటేష్, అర్కోటం బాల్ రాజ్, లక్ష్మయ్య, ఆసిఫ్ అలీ, జహంగీర్ బాబా, రామకృష్ణ, అశోక్, యాదయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నార్సింగి చైర్మెన్ మైలారం నాగపూర్ణ



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 02) : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లను నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆమె వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ముదిరాజ్ కార్పోరేషన్‌చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరేందర్‌రెడ్డి, పత్తి శ్రీకాంత్, పత్తి ప్రవీణ్, కుతాడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడలా..ఇప్పుడిలా..!


ఉషోదయ బిల్డింగ్ ముందు దగ్గరుండి నిర్మాణాలను కూల్చివేయిస్తున్న మురళీదర్‌రావు

- కోర్టు స్టే తెచ్చుకున్నా..అడుగు వెనక్కి
- ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధికి తొలగిన అడ్డంకి
- వ్యాపారవేత్త నిర్ణయానికి సర్వత్రా అభినందనలు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 02) : చెప్పే పద్ధతి అతవల వారికి నచ్చేవిదంగా ఉండాలి.. అప్పుడే మనం చెప్పే మాట ఎదుటి వారు వినే అవకాశం ఉంటుంది. అంతేకాని ఎలాగూ అధికారం ఉంది కదా అని ఆ తరహాలో మాట్లాడితే ఎదుటి వారు హర్ట్ అవ్వడం ఖాయం. అంతేకాకుండా కాస్త మొండిగా కూడా మారే అవకాశం ఉంది. సరిగ్గా ఇలాంటిదే షాద్‌నగర్ పట్టణంలో ఓ సంఘటన చోటు చేసుకుంది. తీరా ఎమ్మెల్యే జోక్యం చేసుకుని చోరవ చూపి వ్యక్తిగతంగా సర్ది చెప్పడంతో పట్టణాభివృద్ధికి మార్గం సుగమమయ్యింది.

రోడ్డు విస్తరణలో బాగంగా అధికారులు అడ్డుగా ఉన్న కట్టడాలను కూల్చుతూ పనులు చేసుకుంటూపోతున్నారు. ఈ క్రమంలో ఓ వ్యాపారి తాను కష్టపడి కొనుగోలు చేసిన ప్లాటులో కట్టడాలు కట్టానని ఎలాంటి కూల్చివేతలు చేయవద్దని అధికారులను అడ్డుకున్నారు. అప్పట్లో కొందరు నాయకులు , అధికారులు ఎంత సర్దిచెప్పినా అతను వినలేదు. ఈ విషయం గతంలో షాద్‌నగర్ పట్టణంలో హాట్‌టాపిక్‌గా మారింది. అధికారులు ఓ అడుగు ముందుకేసి ఆ నిర్మాణాలను ఖచ్చితంగా కూల్చివేస్తామని నోటీసులిస్తే వారికి సమాదానంగా సదరు వ్యాపారి ఏకంగా హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తీసుకు వచ్చాడు. ఇలా అధికారుల, నాయకుల దుందుడుకు వ్యవహార శైలి కాస్తా రోడ్డు విస్తరణ పనులకు బ్రేక్ పడింది.

అసలేం జరిగింది..

షాద్‌నగర్ పట్టణంలో ఎంతో కాలంగా ఇబ్బందిగా మారిన పాత జాతీయరహదారి విస్తరణ పనుల కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను అధికారులు తొలగించారు. ఇదే క్రమంలో పాత జాతీయ రహదారిపై ఉన్న మండవ మురళీదర్ రావ్‌కు చెందిన ఉషోదయ బిల్డింగ్ ముందు ఉన్న కట్టడాలను అప్పట్లో అధికారులు తీసివేసేందుకు ప్రయత్నించగా మురళీదర్ రావ్ అడ్డుకున్నారు. తాను ఎలాంటి ఆక్రమణ చేయలేదని, అన్ని కాగితాలు సరిచూసుకున్న తరువాతే కష్టపడి సంపాదించిన డబ్బులతో ఆస్థి కొనుగోలు చేశానని, ఎట్టి పరిస్థితుల్లోనూ కూల్చివేతలు చేయరాదని ఖరాఖండిగా తేల్చి చెప్పాడు. అయితే రోడ్డు విస్తరణ కోసం కూల్చి తీరుతామని అదికారులు అతనికి మొండిగా నోటీసులివ్వడంతో చేసేదేమి లేక హైకోర్టును ఆశ్ర యించడంతో కోర్టు స్టే ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అధికార యంత్రాంగం కంగుతింది. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎలాంటి కూల్చివేతలు చేయకుండా ఊరుకుండిపోయారు.

ఎమ్మెల్యే చోరవతో ...

పట్టణాభివృద్ధిలో బాగంగా జాతీయ రహదారి విస్తరణ కోసం ఇతర పార్టీల నాయకులను ఏకతాటిపైకి తేవడంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే సఫలీకృతమయ్యారు. రాజకీయ పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశాలు జరిపి వారితో కలిసి రోడ్డు విస్తరణ కారణంగా నష్టపోతున్న వారిని ఓదార్చి నష్టపరిహారం అందిస్తామని హామీలు ఇచ్చి ఒప్పించారు. అయితే మండవ మురళీదర్‌రావ్ విషయంలో అప్పట్లో అధికారులు, కొందరు నాయకులు మొండిగా వ్యవహరించడంతో అతను కోర్టును ఆశ్రయించడంతో పనులకు బ్రేక్ పడ్డాయి. ఈ విషయాన్ని గ్రహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో ఉన్నతంగా ఆలోచించి ప్రముఖ పౌల్ట్రీ వ్యాపార వేత్త, ఉషోదయ సహస్ర బిల్డింగ్ యజమాని మండవ మురళీదర్ రావ్‌తో ప్రత్యేకంగా చర్చలు జరిపి అతనికి నచ్చజెప్పారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టణాభావృద్ధి కోసం తనతో మాట్లాడిన పద్ధతి ఎంతో నచ్చిందని, కూల్చివేతలు చేయవద్దంటూ కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నప్పటికి మంచి పనిలో తాను భాగస్వామ్యం కావాలనుకుంటున్నానని మురళీదర్ రావు తెలిపారు. గురువారం నాడు మురళీదర్ రావ్ స్వయంగా దగ్గరుండి మరీ కట్టడాలను కూల్చివేయించాడు. ఈ క్రమంలో తనకు సుమారుగా మూడు కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లుతున్నప్పటికి ఎమ్మెల్యే తనతో చర్చించిన తీరు నచ్చి ఒప్పుకున్నానని తెలిపారు. మండవ మురళీదర్ రావు తీసుకున్న నిర్ణయానికి పట్టణ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రీడలతో దేహదారుడ్యం పెంపొందుతుంది
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 02 ) : క్రీడలతో దేహదారుడ్యం పెంపొందుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని ఆగిర్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. క్రీడలతో బౌతిక,మానసిక ఉల్లాసం పెంపోందుతుందని అన్నారు. విద్యార్థులు విధ్యతో పాటు క్రీడలలో నైపుణ్యత సాధించాలని భవిష్యత్తులో అన్ని రాంగాలలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని అన్నారు. క్రీడలతో మానసిక ఆరోగ్యం అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోపిఏసిఎస్ దామోదర్‌రెడ్డి , మల్లేష్‌గౌడ్, పురుషోత్తమ్‌రెడ్డి, జాకారం శేఖర్, గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాంచెంద్రయ్య, నర్సింహులు, తదితరులు పాల్గోన్నారు.

## గిరిజన సంఘం రాష్ట్ర నేతకు ప్రముఖుల నివాళి



కడ్తాల్, మేజర్ న్యూస్ ( జనవరి 02): కడ్తాల్ మండలం మైసిగండికి చెందిన గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు హర్యానాయక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ గురువారం మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జడ్ పిటిసి జర్పుల దశరథ్ నాయక్, సర్పంచ్ ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, కర్కల్ పహాడ్ మాజీ ఎంపిటిసి పాత్లావత్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్ లాల్ నాయక్, బలరాం నాయక్, సేవాలాల్ సేనా రాష్ట్ర నేత లక్పతినాయక్, వివిధ పార్టీల నాయకులు హర్యానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## సమస్యలను తన దృష్టికి తీసుకరావాలి : మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 02): గ్రామాలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకరావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సూచించారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని గురువారం ఎమ్మెల్యేకు కందుకూరు బీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీశైలం జాతీయ రహదారిపై మురుగు నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్‌రెడ్డి తీసుకరావడంతో వెంటనే పంచాయతీ కార్యదర్శి ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించినట్లు ప్రకాష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, నాయకులు రాజశేఖర్‌రెడ్డి,పరం జ్యోతి,జంగయ్య, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ ఎక్సైజ్ శాఖకు రూ.6.20 కోట్ల ఆదాయం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 2) :**
మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వైన్స్ దుకాణాలలో మద్యం అమ్మకాల్లో సరికొత్త రికార్డులు నమోదయ్యాయి. ఉప్పొంగిన ఉత్తేజంతో అవధులు లేని ఉత్సాహంతో ప్రజలు న్యూ ఇయర్‌వేడుకలను జరుపుకున్నారు. మేడ్చల్ మండలంలో న్యూ ఇయర్ జోష్ లో రెండు రోజులు మునిగితేలారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పుల్లుగా తాగేశారు. యువతతో పాటు పలు వర్గాలకు చెందిన వ్యక్తులు మందు, విందు, వినోదాలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొత్త సంవత్సరంతో పాటు చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో మద్యం అమ్మకాలకు మరింత ఊతమిచ్చింది. న్యూ ఇయర్ వేడుకల సందర్భం గా బార్లు, వైన్ షాపులకు ప్రభుత్వం సమయం సడలించడంతో కిటకిటలా డాయి. కుర్రకారు కేసుల కొద్దీ బీర్లు తాగగా, పెద్దలు ఎక్కువ శాతం లిక్కర్ పై మక్కువ చూపారు. నలుగురు మిత్రులు ఒక చోట కలిసిన ఆనందం రెట్టింపైంది. మద్యం ధరలు పెరగడంతో అబ్కారీ శాఖకు ఆదాయం దండిగా వచ్చింది. డిసెంబర్ 29,30,31 ఈ మూడు రోజులలోనే రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి.

**సమయం సడలింపుతో అమ్మకాల జోరు...:**
ఈసారి నూతన సంవత్సర వేడుకలు మేడ్చల్ మండలంలో ఘనంగా జరిగాయి. దీంతో మద్యం విక్రయాలు సైతం భారీగా పెరిగాయి. ఇందుకు మద్యం షాపులు, బార్ల సమయం సడలించడమే ఇందుకు కారణమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ సర్కార్ మూడు రోజుల ముందుగానే మందుబాబులకు గుడ్ న్యూస్ చెప్పింది.

న్యూ ఇయర్ సందర్భంగా మద్యం దుకాణాల పని వేళల సమయాన్ని పొడిగించినట్లు వెల్లడించింది. డిసెంబర్ 31న అర్ధరాత్రి ఒంటి గంట వరకు మద్యం విక్రయాలకు అనుమతిస్తూ ఉత్తర్వులిచ్చింది. ప్రభుత్వ మద్యం దుకాణాలు అర్ధరాత్రి 12 వరకు నడవనుండగ... బార్ అండ్ రెస్టారెంట్లు అర్ధరాత్రి ఒంటి గంట వరకూ తెరిచి ఉంచింది. కాగా, తెలంగాణలో ప్రతి రోజు రాత్రి 11 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మకాలకు అనుమతి ఉంది. కానీ, న్యూ ఇయర్ సందర్భంగా వైన్స్ షాపు సమయాన్ని పొడిగించడంతో మద్యం అమ్మకాల జోరు కొనసాగింది. మద్యంతో పాటు కూల్ డ్రింక్స్ కూడా భారీగా అమ్ముడుపోయాయి. చికెన్, మటన్, చేపలకు కూడా విపరీతమైన గిరాకీ కనిపించింది. సాధారణ రోజుల్లో కంటే చికెన్ అమ్ముతుంటే పెరిగాయి.. బిర్యానీలకు ఈసారి కూడా ఫుల్ డిమాండ్ కనిపించింది. ప్రముఖ హోటళ్ళు, రెస్టారెంట్లు... ప్రత్యేకంగా కిచెన్లు ఏర్పాటు చేసి బిర్యానీ పార్శిల్స్ అమ్మారు. కేకుల కంటే కూడా బిర్యానీలకే డిమాండ్ కనిపించింది.

## విద్యార్థులకు మెనూ ప్రకారం

# పౌష్టిక ఆహారం అందించాలి

***మొదటిపేజీ తరువాయి...*** కొత్త మెనూను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... హాస్టల్స్ లో ప్రతి రోజు నూతన మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు రుచి కరమైన వంట చేయడం కోసము అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడము, వంట సామాగ్రి ఏర్పాటు, వంటకు ఉపయోగించే సరుకులు కూరగాయలు అన్నింటిలో నాణ్యత పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాఖల వారిగా రేట్ చాట్ ప్రాకారమ కొత్త మెనూ ను పాటించాలని అధికారులకు ఆదేశించారు. హాస్టల్స్‌లో మైనర్ రిపైర్స్ పూర్తి చేయాలనీ, విద్యార్థులకు త్రాగునీరు, టై లెట్స్, ఫ్యాన్స్, కిటికీలు, డోర్స్ అన్నింటిని పూర్తి చేయాలనీ ఆదేశించారు. అనంతరం అయన మాట్లాడుతూ జిల్లా లో కుక్కల బెడద నివారించడానికి జిల్లాలోని 4 మున్సిపాలిటీలలో 4 ఎబిసి సెంటర్స్ నెలకొల్పి స్తానిక పశువైద్యులచే కుక్కల జనన నియంత్రణ ఆపరేషన్స్ చేశామని అన్నారు. ఇప్పటి వరకూ 700 వరకు వీధి కుక్కలలో జనన నియంత్రణ ఆపరేషన్స్ పశు వైద్యులు చేశారని తెలిపారు. వీది కుక్కలను పట్టడానికి ఆంధ్రా ప్రాంతానికి చెందిన అనుభవజ్ఞులైన వ్యక్తులను నియమించామని, పట్టిన కుక్కలను ఉంచడానికి 4 సెంటర్లలో ఒకొక్క చోట 50 కుక్కలను పెట్టడం కోసం ప్రత్యేకనీగా బోనులు తయారుచేయించి అందులో కుక్కలను విడివిడిగా ఉంచి ఆపరేషన్సకు ముందు ఆపరేషన్స్ తర్వాత 5 రోజుల వరకు ఆహారం నీరు మందులు ఇచ్చి ఆ తర్వాత వాటి వాటి ప్రాంతలలో విడిచిపెడతారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఆర్‌డిఓ శ్రినివాష్, ఎస్సి అభివృధి అధికారి మల్లేశం, బిసి అధికారి ఉపేందర్, గిరిజిన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, మైనార్టీ అధికారి హనుమంత రావు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విధాల మీకు అండగా ఉంటాం

**: రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి పద్మజారమణ**
**● సుమోటో కింద కేసు స్వీకరించిన మహిళా కమిషన్**
**● సీఎంఆర్ కళాశాలను తనిఖీ చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి పద్మజారమణ**
**● విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్న మహిళా కమిషన్ కార్యదర్శి**
**● విద్యార్థినులకు న్యాయం చేస్తామని వెల్లడి**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 2) :**
మేడ్చల్ మండలంలోని కండ్లకోయ గ్రామంలో గల సీఎంఆర్ కళాశాలలోని విద్యార్థినుల విషయంలో గత రెండు రోజులుగా ఇంటర్నెట్లో వైరల్ అవుతున్న మేడ్చల్ మండలం కండ్లకోయ గ్రామంలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఘటనను రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటో కింద కేసును స్వీకరించి సీఎంఆర్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు హాస్టల్ గదిలోని బాత్రూంలో ఉండగా వీడియో తీశారన్న ఘటనను రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటో కింద కేసును స్వీకరించింది. ఇందులో భాగంగా రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి పద్మజారమణ కళాశాల హాస్టల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి మీడియా ప్రతినిధుల సమక్షంలో అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు విద్యార్థినులను కలిసి వారికి ధైర్యం చెప్పి వారికి అండగా నిలుస్తామని తెలిపారు. విద్యార్థినులకు న్యాయం చేయడానికి మహిళా కమిషన్ అండగా ఉందని ఎవరు అధైర్యపడొద్దని ధీమా వ్యక్తం చేశారు.



**భద్రత కల్పించాలని కోరిన విద్యార్థినులు :**
సీఎంఆర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తు అదే కళాశాలకు సంబంధించిన బాలికల హాస్టల్లో ఉంటున్న విద్యార్థినులకు భద్రత కల్పించాలని విద్యార్థినిలు మహిళా కమిషనర్ కార్యదర్శి పద్మజరమణకు గురువారం విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం సమయంలో క్యాంటీన్లో పని చేసేవారిని మహిళలనే కేటాయించాలని, హాస్టల్ ప్రాంగణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బాత్రూం వెనుక ఉన్న విశ్రాంతి గదులను తొలగించాలని కోరారు. ఇందుకు రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి పద్మజారమణ విద్యార్థుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. వారి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. రాష్ట్ర మహిళా కమిషన్ వెంట సీఎంఆర్ కళాశాల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు



సీఎంతో ముచ్చటిస్తున్న మండల నాయకులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 02)ః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దౌల్తాబాద్ మండలం లోని పాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వీరన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వోలిగిరి మహిపాల్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ కుర్మనీ సరోజ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల హక్కుల కోసం నిరంతరం

# భీమా కోరేగావ్ స్ఫూర్తితో పోరాడుదాం

**తెలంగాణ దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమల్ల మొగిలన్న**


ఘట్కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 01):దళితుల హక్కుల కోసం నిరంతరం భీమా కోరేగావ్ స్ఫూర్తితో పోరాడుదామని తెలంగాణ దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమల్ల మొగిలన్న అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ లో ఉన్న మహనీయులు బాబాసాహెబ్‌అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ ముందుగా తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ దేశ మూల నివాసలు ( ఎస్సీ , ఎస్టి ,బిసి , ఓబీసీ, మైనారిటీ) ప్రజలు స్వేచ్ఛ సమానత్వం, బ్రాహ్మణ బానిసత్వం నుండి విముక్తి కోసం 1818 జనవరి 1న 500 మంది మూల నివాస సైనికులు28,000 మంది బ్రాహ్మణ పిశ్వా సైన్యాన్ని చిత్తుగా ఓడించడం జరిగిందని, అటువంటి విజయ గాదను మరొక్కసారి మనువాద బ్రాహ్మణిజానికి గుర్తు చేస్తూ భీమ్ కోరేగావ్ శౌర్య విజయోత్సవాల శుభాకాంక్షలు తెలియజేస్తూ,భీమ్ కోరేగావ్ శౌర్య అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత దండు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బచ్చల కూర బాలరాజు, యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు యాదసు నరేష్( అడ్వకేట్)పాల్గొన్నారు.





## రైతుబాంధవుడు నరేంద్ర మోడి

**● బీజేపీ పరిగి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**



పరిగి మేజర్ న్యూస్ (జనవరి 02)ః దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైతు బాంధవుడని బీజేపీ పార్టీ పరిగి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పంట పండించే రైతన్నలకు గతంలో 6 వేల రూపాయలున్న పిఎం కిసాన్ సమ్మాన్ నిధిని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నూతన సంవత్సర కానుకగా 10 వేల రూపా యలకు పెంచటం హర్శనీయం అని పేర్కొన్నారు. రైతుల పట్ల కేంధ్ర ప్రభుత్వానికి ప్రధానికి ఉన్న గౌరవానికి ఇది నిదర్శనం అని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలను రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తుందని ఆయన అన్నారు. దేశం కోసం పని చేసే రైతులకు సైనికులకు ప్రధాని మోడి అండగా ఉంటారని తెలిపారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్శం వ్యక్తం చేశారు.

# పేద ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాంగ్రెస్ లక్ష్యం

పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన కేఎల్ఆర్, భాస్కర్ రెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 02):పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, యువజన నాయకులు స్వరూప్ రాజ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ కాలనీ, జింకలాభావి కాలనీ, వికాస్ నగర్, క్రాంతి నగర్, సాయి కృష్ణ నగర్, నరసింహపురి కాలనీలో పారిశుద్ధ్య కార్మికులకు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు.అనంతరం డాక్టర్స్ కాలనీ అభివృద్ధి గురించి కాలనీ అధ్యక్షులు లింగారెడ్డి, జిగిని రామమూర్తి, వన్నాడీ శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి సురబోయిన వెంకటేష్ యాదవ్ కాలనీ సమస్యలను వారికి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని, సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెటింగ్ చైర్మన్ బోయిన మహేందర్ యాదవ్ మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్ రెడ్డి సరూర్నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయిన శంకర్ యాదవ్, బేరా బాలకృష్ణ,ధనరాజ్, చిక్కుల శివ ప్రసాద్ ,గులషన్, మార్కెట్ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి కౌన్సిలర్ యాదగిరి,సైదులు,భాస్కర్, కా లనీ వాసులు దయాకర్,ఆంజనేయులు, నరేష్, సూర్యనారాయణ, ఆచార్యులు, కృష్ణమూర్తి, రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి డాక్టర్స్ కాలనీ మహిళా మండలి అధ్యక్షులు మమతా,సరితా నిత్య, సంధ్య, వాణి,రమ,రాధికా, రేణుక, సౌమ్య ప్రశాంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

## బరిగెల హేమలతరాజుగౌడ్



మహేశ్వరం,మేజర్న్యూస్(జనవరి 2): మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని ఛైర్పర్సన్ బరిగెల హేమలతరాజుగౌడ్ అన్నారు. గురువారంతుక్కుగూడ మున్సిపాలిటీ 12వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమలతరాజుగౌడ్ మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జపాల భవాన సుధాకర్, రాజమోని రాజు ముదిరాజ్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ పెద్దపీట




తుర్కయంజాల్ మేజర్ న్యూస్,(జనవరి 02): రైతుల సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ పెద్దపీట వేస్తుందని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు.గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ మున్సిపాలిటీ లో గత రెండు నెలలుగా సంస్థాగతపరంగా పార్టీ సభ్యతము, బూత్ కమిటీల ఎంపిక పూర్తయిందని అన్నారు. మున్సిపాలిటీలో 52 బూతులకు సుమారు 5900 సభ్యత్వాలు పూర్తయినట్టు తెలిపారు. 52 బూత్ కమిటీలకు 29 బూత్ కమిటీలు పూర్తి చేశామని, మిగతా బూత్ కమిటీలను తొందరలోనే ప్రకటించి రాష్ట్ర కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం దిశగా అడుగులు వేస్తుందని, అందులో భాగంగా పీఎం కిసాన్ యోజన పథకం కింద ఇంతకుముందు సంవత్సరానికి 6000 రూపాయలు ఇస్తుందని, ప్రభుత్వం 10000 రూపాయలకు పెంచడం హర్షనీయమని పేర్కొన్నారు. సేంద్రియ ఎరువుల మీద సబ్సిడీని ప్రకటించినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చ కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, జిల్లా నాయకులు భిక్షపతి, యూసుఫ్ రెడ్డి, రాంరెడ్డి, కొంతం బాల్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కందాల బలదేవ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు తూళ్ళ నరసింహ గౌడ్, మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి, నాయకులు కొత్త రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల రక్షణకై ప్రత్యేక చట్టం తేవాలి

## అంబేద్కర్ విగ్రహానికి టిఎస్‌యుటిఎఫ్ వినతి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 02): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావడంతో పాటు ఇటీవల తుక్కుకూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ టిఎస్‌యుటిఎఫ్ ఆద్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. గురువారం టిఎస్‌యుటిఎఫ్ నాయకులు ప్రధానోపాధ్యాయుడిపై దాడిని ఖండిస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువులు చెప్పి ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుడితోనే విద్యార్థి కాళ్లు మొక్కించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రదానోపాధ్యాయుడు రాములుపై దాడికి పాల్పడ్డ అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఉపాధ్యాయ సంఘాల ఆద్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎప జిల్లా కార్యదర్శి వెంకటయ్య, నర్సిములు, ఫరూఖ్‌నగర్ మండల ప్రదాన కార్యదర్శి బి. సత్యం, యుటిఎఫ్ నాయకులు కృష్ణ, నర్సింలు, లక్ష్మిదేవమ్మ, సమత, జ్యోతిర్మయి, అరుణ, శేఖర్ గౌడ్, సురేందర్, శివరాములు, రవికుమార్, రాములు, మహేష్, డిటిఎఫ్ నాయకులుచంద్రశేఖర్, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సులో మీడియా పాత్ర కీలకమైనది


- తలకొండపల్లి మాజీ ఎంపిపి సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి, మేజర్ న్యూస్ ( జనవరి 02): ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిలా పనిచేస్తూ సమాజశ్రేయస్సులో పత్రికల పాత్ర కీలకమైనదని తలకొండపల్లి మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సి.ఎల్.శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రాణాలను ఫణంగా పెట్టి రాత్రింబవళ్ళు తేడా లేకుండ అన్యాయం, అవినీతి, చీకటి కోణాలను వెలుగులోకి తెస్తున్న పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివని ఆయన అభినందించారు.సూర్యదిన పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం సూర్య రిపోర్టర్ సిహెచ్ తిరుపతి, స్థానిక నాయకులతో కలిసి వెల్ జాల్ లోని తన స్వగృహంలో మాజీ ఎంపిపి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలుగెత్తుతూ ప్రజల పక్షాన నిలుస్తున్న సూర్య దినపత్రిక అన్నివర్గాల అభిమానం చురగొన్నట్లు ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గట్టిప్పలపల్లి మాజీ సర్పంచ్ జయమ్మవెంకటయ్య, వెల్ జాల్ మాజీ వార్డుసభ్యులు యాదయ్య, బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షుడు నరేందర్ గౌడ్, స్థానిక నాయకులు రవి, గురువయ్య , పరంధాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు రుణపడి ఉంటా

-గుడిమల్కాపూర్ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తా -డైరెక్టర్ కుర్వ పాండుయాదవ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి2) : గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంగా కుర్వ పాండుయాదవ్ గురువారం చించల్‌పేట్ గ్రామంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తన ఎన్నికకు కృషి చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్యకు రుణపడి ఉంటానని, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తనవంతుగా సహకారం అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షులు పోలీస్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచులు నర్సింలు, గణేష్, నాయకులు వెంకటేష్, రాజు, శ్రీనివాస్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి అడిషనల్ ఎస్పీని కలిసిన పిఏసిఎస్ డైరెక్టర్‌లు




మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 02) : సంగారెడ్డి అడిషనల్ ఎస్పీ సంజీవ రావును మండల పిఏసిఎస్ డైరెక్టర్‌లు జెనిగె వెంకటేష్, గోపాల్ రావు గురువారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంజీవ రావు భవిష్యత్‌లో మరిన్ని పదోన్నతులు పొందాలని వారు ఆకాంక్షించారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 02):మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని జల్ పల్లి మున్సిపాలిటీ 18 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ గుండు నర్సింగ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీరామ కాలనీలో నెలకొన్న సమస్యలను ఆమెకు వివరించారు. కాలనీలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు, డ్రైనేజీ పెండింగ్ పనులు ఆగిపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారని, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే శ్రీరామ కాలనీలో గల సమస్యలపై అధికారులతో చర్చించి, పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

● సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
● సమగ్ర శిక్ష ఉద్యోగులకు పూర్తి మద్దతునిస్తాం
● రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు వారికి అండగా నిలవాలి ● సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో బిసి జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి

తాండూరు మేజర్‌న్యూస్ (జనవరి 02): సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రం ఆర్డీవో కార్యాలయం వద్ద తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 28వ రోజు రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షహోదలో వరంగల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని దాని వెంటనే అమలు చేయాలని గత 28 రోజుల నుండి వికారాబాద్ జిల్లాల నుండి సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని ఈ సమ్మె ద్వారా ఉద్యోగులే కాకుండా వీరిపై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు నష్టపోతారని సమాన పనికి సమాన వేతనం అందక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అడ్డ కూలీల కూడా 1200 రూపాయలు ఇస్తున్నారని కానీ దాదాపుగా 20 సంవత్సరాలుగా సమగ్ర


సమ్మెలో పాల్గొని మాట్లాడుతున్న రాజ్‌కుమార్ కందుకూరి

శిక్ష ఉద్యోగులకు మాత్రం 6500 నుండి 25 వేల వరకు జీతాలు ఇవ్వడం సరియైనది కాదని అందుకే ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకొని రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు వారికి మద్దతుగా నిలవాలని రాజ్ కుమార్ కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు బీసీ సంఘం పూర్తి అండగా ఉంటుందని మీరు ఎలాంటి కార్యాచరణ తీసుకున్న మా సంపూర్ణ మద్దతు ఉంటుందని రాజ్ కుమార్ తెలిపారు. ఈ దీక్ష శిబిరంలో జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగ నాయకులు, గంగానాయక్, స్వప్న రెడ్డి, ప్రభాకర్, ప్రభావతి, బీసీ సంఘం జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, బిసి నాయకులు సయ్యద్ లాల్, గుట్లపల్లి నవీన్, వివేక్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 02): గ్రేటర్ హైదరాబాద్ ఉత్తర ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు కీలకమైన మెట్రో రైల్ కారిడార్లకు అనుమతి ఇచ్చినందుకు కృతజ్ఞతగా, గురువారం తూము కుంట మున్సిపాలిటీలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ, జేబీఎస్ నుంచి షామీర్పేట్ వరకు 22 కిలోమీటర్ల పొడవుతో మెట్రో కారిడారుకు ఆమోదం తెలిపినందుకు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ముజీబ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ గౌడ్, కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మాజీ


రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్

సర్పంచులు ఎద్దు నగేష్, కంఠం కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసిలు మహేందర్ యాదవ్, సరసం అశోక్ రెడ్డి, టి.ఆర్. రవీందర్ గౌడ్, తుంకి రమేష్, గడ్డం రమేష్, కీసరి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కారులకు పిఎం కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రుణాలు

● జిల్లా మత్స్య శాఖ అధికారి ఎం. వెంకటయ్య


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మత్స్య శాఖ అధికారి ఎం. వెంకటయ్య

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 02): మత్స్య కారులకు పిఎం కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేసేందుకు మత్స్య సహకార సంఘం గొట్టిముక్కల గ్రామము, వికారాబాద్ మండలం లోని మత్స్య కారులకు కేసీసి కార్డ్సపై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగిందని జిల్లా మత్స్య శాఖ అదికారి ఎం. వెంకటయ్య పేర్కొన్నారు. ఆసక్తి గలవారు మీ ఖాతా ఏ బ్యాంకులో వుంటే అ బ్యాంకును సంప్రదించి దరఖాస్తు చేసుకోగలరని తెలలిపారు. ఈ పిఎం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా పొందే రుణాలకు 2% వడ్డీ తక్కువగా అందజేయుచున్నారు. వాయిదాలు సకాలంలో చెల్లించితె అదనంగా ఇంకో 3% వడ్డీ తక్కువ చేస్తారని తెలిపారు. వికారాబాద్ జిల్లా లోని మత్స్యకారుల అందరూ ఈ అవకాశాన్ని వుపయోగించుకోగలరు. దరఖాస్తులు జిల్లా మత్స్య శాఖ అధికారి కార్యాలయం వద్ద పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా మత్స్య శాఖ అధికారి ఎం.వెంకయ్య, జిల్లా పశు సంవర్ధక అధికారి డా.సదానందం, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి మరియు సంఘ అధ్యక్షులు ఎల్.లక్ష్మయ్య మారియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న మత్స్య శాఖ సంఘ సభ్యులు

# మెరుగైన సమాజ స్థాపనలో మీడియా పాత్ర కీలకం

'సూర్య దినపత్రిక' క్యాలండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, జనవరి 3 (మేజర్ న్యూస్):
మెరుగైన సమాజ స్థాపనలో మీడియా పాత్ర ఎంతో కీలకమని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ అనితా అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సూర్యదినపత్రిక నూతన సంవత్సరం-2025 క్యాలండర్‌ను ఆవిష్కరించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా రోజురోజుకు అభివృద్ధి సాధిస్తున్న సూర్య దినపత్రిక మరింత ఎదగాలని ఆకాంక్షించారు. నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రజలకు ఉపయోగపడే వార్తలు రాస్తూ మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఏ పార్టీకి కొమ్ము కాయకుండా ప్రజల కష్టాలను తెలుసుకుంటూ అధికారులకు, పాలకులకు, ప్రజలకు వారధిగా పని చేస్తూ ప్రజా సమస్యలను తీర్చేందుకు కృషి చేయాలన్నారు. గత కొంత కాలంగా మారుతున్న కాలానికి అనుగుణంగా సూర్యదినపత్రిక ఈవినింగ్ ఎడిషన్ ఆరంభించడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా వారు సూర్యదినపత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యదినపత్రిక విలేఖరులు ఎండీ.ఆబీద్, సతీశ్ పాల్గొన్నారు.

# మెట్రో విస్తరణకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతులు

● తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02): ప్యారడైజ్-మేడ్చల్, జే బీఎస్-శామీర్ పేట్ వరకు మెట్రో విస్తరణకు సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపినందుకు మేడ్చల్ జిల్లా ప్రజల తరఫున టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం బంజారాహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మెట్రో ఫేజ్-2 డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) తయారీకి సీఎం ఆదేశాలు జారీ చేయడాన్ని అభినందించారు. ఈ మెట్రో విస్తరణతో నార్త్ సిటీ అభివృద్ధి వేగవంతమవుతుందని, ఉత్తర తెలంగాణ ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తగ్గుతాయని వజ్రేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. గతంలో మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టుపై హామీ ఇచ్చారని, నేడు దానిని అమలు చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో భాగమైన మెట్రో విస్తరణను పూర్తి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# మేడ్చల్ జిల్లా నిరుద్యోగ విద్యార్థినులకు శుభవార్త

● జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి యం. రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02): మేడ్చల్ జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థినీలకు సేవాభారతి హెల్త్‌కేర్ స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ద్వారా ఒక గొప్ప అవకాశం అందుబాటులోకి వచ్చింది. పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థినులకు ప్రముఖ ఆసుపత్రుల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు నాలుగు నెలల ప్రత్యేక శిక్షణను అందించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి యం. రాధిక ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**అందించే శిక్షణలు:** కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్,బేసిక్ కంప్యూటర్,యోగా, ధ్యానం. అడ్మిషన్ ఫీజు: రూ. 2,500/-, వయసు పరిమితి: 18-35 సంవత్సరాలు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన నైపుణ్యాలు నేర్పబడతాయని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యం. రాధిక తెలిపారు. అర్హత గల విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# ప్రజాసేవకే నా జీవితం అంకితం

● ఘనంగా కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 02): ప్రజా సేవాతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని బోడుప్పల్ కార్పొరేషన్ 24 వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ అన్నారు. డివిజన్ కార్యాలయం లో పలు కాలనీ సంఘాలు, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ సంఘాల నేతలు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటు పడుతానని అన్నారు. నా వెన్నంటే ఉండి, సహకారం అందించిన కాలనీ వాసులకి, అభిమానులకి, కార్యకర్తలకి ఎల్లపుడు ఋణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బద్దుల శ్రీకాంత్ యాదవ్, సాయికిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశం

### నాయి బ్రాహ్మణ సేవా సంఘం మళ్ళి నూతన కమిటీ ఎన్నిక



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జనవరి 02): నాయి బ్రాహ్మణ సమస్యలు ప్రభుత్వం వెంటనే తీర్చాలని నూతన కమిటీ సభ్యులు సమావేశంలో పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ కార్పొరేషన్ లేనిన్ నగర్ కమ్యూనిటీ హాల్లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన సంవత్సర పురస్కరించుకొని పునర్నిర్మాణలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు కామోజీ తిరుపతయ్య, కార్యదర్శి కామారెడ్డి రవీందర్, ఉపాధ్యక్షులు గౌరవ అధ్యక్షులు సహాయ కార్యదర్శి కార్యవర్గ సభ్యులందరు పాల్గొన్నారు. మిర్పేట్ కార్పొరేషన్ పలు కాలనీ ఏర్పాటు అయ్యి వందకు వంద కాలనీలు ఏర్పడినందుకు షాపులు ఎక్కువగా వెలుస్తున్నాయని అన్నారు. కావున స్థానిక బాడీలు వర్కింగ్ ప్రెసిడెంట్లు మరియు స్థానిక షాపుల సమస్యల పైన పలువురు మాట్లాడారు. అధ్యక్షుడు కామోజీ తిరుపతయ్య మాట్లాడుతూ... గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో నాయి ఫెడరేషన్ బీసీ కార్పొరేషన్ ఎంబిసి కార్పొరేషన్ ఏ లోన్లు ఇవ్వలేదని స్థానికంగా షాపులు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో కార్పొరేట్ షాపులు పెడుతున్నారని తెలిపారు. ఏ షాపులోనైనా మినిమం రేటు బోర్డు విషయాలు ప్రాంతాలవారీగా కార్యనిర్వాహక అధ్యక్షులు ఏర్పాటు చేసిన విషయాలపై చర్చ చేయడం సంఘ సభ్యులందరికీ అవసరం అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం బీసీ కులగణను చేస్తున్నందున మా నాయి బ్రాహ్మణులకు కమ్యూనిటీ కొరకు నిరుపేద నాయి బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు సబ్సిడీ లోన్లు ఎక్కువగా ఇచ్చి సేవా దృక్పథంతో చేస్తున్న మమ్ములను ఆదుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం తరఫున అధ్యక్షులు కోరారు. షాపులకు ఉచిత కరెక్టు బకాయి పెరిగిపోతుంది, ఆ బిల్లులు కట్టే మాకు చేయూతనివ్వాలని అన్నారు. ఇతర కులస్తులు మా కుల వృత్తులోకి ప్రవేశిస్తున్నందున మాకంటూ ఒక జీవో అమలు చేస్తే నాయి బ్రాహ్మణులు ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటారని అన్నారు. మా వృత్తికి గిట్టుబాటు ధర కొరకు ప్రభుత్వం కృషిచేసి మా వృత్తి మాకే కావాలి ప్రభుత్వ ఉత్తర్ ఇస్తే జీవితాంతం నాయి బ్రాహ్మణులు యువత ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపారు. కొత్త సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి మీటింగు ఏర్పాటు చేసుకొని కొత్త కమిటీ ఏర్పరచుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.శీను, బాలు, ప్రవీణ, హరినాధ్, జె.లక్ష్మయ్య, కే.లక్ష్మీనారాయణ, చంటి, విష్ణు, నాగరాజు, మధు, పురుషోత్తం, జగదీష్, జీ.రమేష్, సతీష్, చంద్రశేఖర్, నరేష్,ఎస్. హనుమంతరావు, ప్రశాంత్, నర్సింగ్ రావు, అనంతదాసు,కోటయ్య, మురళి, సైదులు, శీను, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలు, పెన్సిల్‌లు పంపిణీ

★ అంబేద్కర్ సంఘం నాయకురాలు లాలగారి మౌనిక



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 02) : నేడు సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని ఆరుట్ల అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకురాలు లాలగారి మౌనిక తన స్వంత ఖర్చులతో చిన్నారులకు పలకలు, పెన్సిల్‌లు పంపిణీ చేశారు. లాలగారి మౌనిక సేవలు అభినందనీయమని అంగన్వాడీ టీచర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి



కొత్తూరు, మేజర్ న్యూస్ ( జనవరి 02): కడుపునొప్పి భరించలేక పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతిచెందిన ఘటన కొత్తూరు మండలం మల్లాపూర్ లో చోటుచేసుకుంది. కొత్తూరు సి.ఐ. నర్సింహ్మారావు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ గ్రామానికి చెందిన చిర్ర యాదయ్య భార్య చిర్ర కల్పన తరుచూ కడుపునొప్పితో బాదపడుతుండేది. ఈ క్రమంలో డిసెంబర్ 31న సాయంత్రం 4-30 గంటల సమయంలో వ్యవసాయ పొలం వద్ద పనులు చేసుకుంటుండగా కడుపునొప్పి బాద భరించలేక పొలం వద్ద ఉన్న పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు వెంటనే హైద్రాబాద్ ఉస్మానియాకు తరలించగా కల్పన చికిత్స పొందుతూ ఈనెల 1న మధ్యాహ్నం 3గంటలకు మృతిచెందినట్లు సి.ఐ వివరించారు. ఈ మేరకు మృతురాలు కల్పన తండ్రి మహేశ్వరం మండలం కల్వకోలుకు చెందిన కొండని శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తూరు సి.ఐ నర్సింహ్మా రావు వివరించారు.

# బీజేఎంసీ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా వీ.రాముడు యాదవ్

### సన్మానించిన బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 02) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వీ.రాముడు యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాముడు యాదవ్‌ను బీజేఎంసీ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ గురువారం నియామకపత్రాన్ని కార్పోరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు నియమించారు. ఈ మేరకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.. రాముడు యాదవ్‌ను నియమించడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ మేరకు నిరంతరం పార్టీలో కష్టపడి పని చేస్తూ పార్టీ బలోపేతానికి శ్రమించాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ అన్ని విధాలా కృషి చేస్తుందని వివరించారు. అనంతరం రాముడు యాదవ్‌మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించి పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ కార్య నిర్వాహణ అధ్యక్షులు కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, పాండు, శాంతి కుమారి నాయక్, పెంటయ్య, మురళి, పెంటయ్య యాదవ్, వినోద్, చందర్రావు, మహేష్, రాజ్‌కుమార్, ఇస్మాయిల్, జావేద్, మల్లేశ్వరి, మురళి, పెద్ద కుమార్, సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామక్రిష్ణారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 02 ): నూతన సంవత్సరం 2025ను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని స్థానిక నాయకులు కేక్‌కట్ చేసి మున్సిపల్ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్ధోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాజిరెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్స్ బాల్‌రెడ్డి, ఎర్పుల కుమార్, నాయకులు లక్ష్మయ్య, గంగాధర్, శివగంగా, స్పందన, మల్లేష్, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిల్డర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 02 ): సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో గురువారం ఈసి మెంబర్స్ ముఖ్యమంత్రి సలహదారు వేం నరేందర్‌రెడిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పలపాటి ఉదయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అరవింద్, కోణతం లక్ష్మణ్‌గౌడ్, ఫణి, రామకోటేశ్వరరావు, డాక్టర్ కోడాలి రవికుమార్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా మోడీ ప్రభుత్వం

### -బీజేపీ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి2) : రైతుల అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పాటుపడుతుందని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్రమోడీ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుబంధు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. రైతుల మేలు గురించి ఎంతో ఆలోచిస్తుందన్నారు. రైతును రాజును చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రూ.15వేలు రైతుభరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పెట్టుబడి మోడీ ప్రభుత్వం రూ.10వేలు పెంచడంతో రైతులంతా ఆనందంగా ఉన్నారన్నారు.

# బడంగ్పేట్ నగరపాలక మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

▶▶ చిగురింత నరసింహారెడ్డికీ పలువురు నేతలు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

▶▶ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ఆశీర్వాదం పొందారు



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 02): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బడంగ్పేట్ నగరపాలక వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ తమ నివాసంలో నియోజకవర్గ మిర్పేట్,బడంగ్పేట్, జలపల్లి, ప్రాంతాల నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేసిన అభిమానులు సి సి పి ఎన్ ఆర్ తో కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లకు కనీస వేతనం ఇవ్వాలి

### -సీఐటీయూ జిల్లా కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి2) : ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు జీవో నెం.25 ప్రకారం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రైవేట్‌విద్యాసంస్థల్లో పనిచేస్తున్న స్కూల్‌బస్సు డ్రైవర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు డ్రైవర్ల శ్రమను దోచుకుంటుందని, జీవో నె.25కి విరుద్ధంగా అతితక్కువ వేతనాలు ఇస్తుందన్నారు. కార్మిక చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సౌకర్యాలు కల్పించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి అజీం, కోశాధికారి శ్రీశైలం, ఉపాధ్యక్షులు వెంకటయ్య, అర్జున్, సురేష్, సహాయ కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, బాలస్వామి, సభ్యులు కుమార్, సురేష్ ఉన్నారు.

# కొత్త సంవత్సరానికి మద్యం కిక్కు

● **మేడ్చల్ జిల్లాలో రికార్డు అమ్మకాలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02)॥ మేడ్చల్ జిల్లాలో కొత్త సంవత్సరం 2025 వేడుకల సందర్భంగా మద్యం ప్రియులు బ్రాండ్ ఏదైనా తాగి తెగ ఎంజాయ్ చేశారు. డిసెంబర్ 31 సంబరాలను పురస్కరించుకొని జిల్లాలో మద్యం విక్రయాలు రికార్డు స్థాయిలో సాగాయి. డిసెంబర్ నెలలో మొదటి మూడు వారాల్లో సాధారణ స్థాయిలో ఉన్న అమ్మకాలు, చివరి వారం ప్రారంభం నుంచి భారీగా పెరిగాయి. ముఖ్యంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో వందల కోట్ల రూపాయల మద్యం విక్రయం జరిగింది.

**మేడ్చల్, మల్కాజిగిరి జోన్ల వివరాలు**

మేడ్చల్ జోన్
మద్యం దుకాణాలు: 114
బార్లు: 95
డిసెంబర్ నెల మొత్తం విక్రయం: రూ. 265 కోట్లు
చివరి రెండు రోజులు (30, 31): రూ. 86 కోట్లు



మల్కాజిగిరి జోన్:మద్యం **దుకాణాలు: 88**
బార్లు: 112
డిసెంబర్ నెల మొత్తం విక్రయం: రూ. 224 కోట్లు
చివరి రెండు రోజులు (30, 31): రూ. 42.64 కోట్లు

**ఎక్సైజ్ ఆదాయ వివరాలు:**డిసెంబర్ 28: రూ. 191 కోట్లు, డిసెంబర్ 29: రూ. 51 కోట్లు, డిసెంబర్ 30: రూ. 402 కోట్లు, డిసెంబర్ 31: రూ. 282 కోట్లు

**మద్యం ప్రియుల సందడి :** మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్కే. ఫయాజ్ ఉద్దీన్,మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ లు పేర్కొన్న ప్రకారం, ఈ కొత్త సంవత్సరం వేడుకలలో మద్యం అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయి. మందు బాబులు కొత్త సంవత్సరం వేడుకలను ఆనందంగా గడిపారు.

## సొంత నిధులతో సేవా దృక్పథం

● కాలనీ అభివృద్ధికి శాయ శక్తుల కృషి

● మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న సరసం అశోక్ రెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 02)॥ శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామం ప్రజయ్ హోమ్స్ కాలనీ అభివృద్ధికి తన శాయ శక్తుల కృషి ఎల్లప్పు డూ కొనసాగుతుందని మాజీ ఎంపిటిసి సరసం అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరమ్మత్తు లు జరగక, దాదాపు 100 గృహాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యం లో గురువారం ఆయన రెండు లక్షల 50 వేల రూపాయల సొంత నిధులతో డ్రైనేజ్ పనులు ప్రారంభించారు. అశోక్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నా నని తెలిపారు. కాలనీ వాసులు మాట్లాడుతూ... డ్రైనేజ్ సమస్య వల్ల దుర్గంధం, దోమల బెడదలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ విన్నపానికి స్పందించిన అశోక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మండల కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### తపస్ ఉపాధ్యాయ సంఘం

## క్యాలండర్ ఆవిష్కరణ



తపస్ ఉపాధ్యాయ సంఘం క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

బొంరాస్‌పేట్, జనవరి 2 (మేజర్‌న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం క్యాలండర్‌ను తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ సంఘం రాష్ట్ర కోషాధికారి కరణం లక్ష్మీకాంతరావు, కార్యవర్గ సభ్యులు రాములు, ఆనందం, నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలం, మీడియా ఇంచార్జ్ బస్వరాజు, తాండూర్, యాలాల్, బషీరాబాద్, పెద్దెముల్ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వినోద్‌కుమార్, రవికుమార్, రాజేశ్, సంతోష్‌కుమార్, వీరేశం, ప్రదీప్, జనార్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్, అనిల్, బాలక్రిష్ణ, శ్రీనివాస్, మాణిక్‌రావు, నరహరిరెడ్డి, కొత్త శ్రీనివాస్, మురళీ, సిద్రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 02)॥ పిఆర్‌టియు 2025 క్యాలెండర్‌ను గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాండూరు మండల పిఆర్టియు నాయకులు వినోద్ కుమార్, పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి చేతుల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి డాక్టర్ సంపత్ కుమార్, వికారాబాద్ జిల్లా పిఆర్టియు గౌరవ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, తాండూర్ మండల శాఖ అధ్యక్షులు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర పత్రికా సంపాదకులు భాకారం జైపాల్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాం నరసింహ రెడ్డి , రవీందర్ సార్ , ఉఊఓ ప్రధానోపాధ్యాయులు మ్రుత్యుంజయ స్వామి, వైద్యనాథ్ సీనియర్ ఉపాధ్యాయులు నాగప్ప ,జిల్లా కార్యవర్గ సభ్యులు భాబ్యా నాయక్,ఇనెల్లి శ్రీనివాస్, జట్టుర్ శ్రీనివాస్,హుస్సేన్ సర్, బ. రాములు,సంతోష్ కుమార్,దస్తప్ప సార్ యాదయ్య, మండల కార్యవర్గ సభ్యులు సిద్ద మల్లేష్,యూసుఫ్,బాలరాజు, భానుప్రకాశ్ తదితరు ఉన్నారు.

## జిల్లా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపిడిఓలు



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 02)॥ పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డికి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్‌కి, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సుధీర్ కి, డిఆర్డిఓ శ్రీనివాస్ కి, జిల్లా పంచాయతీ అధికారి పి.జయసుధ కి 18 మండలాల ఎంపీడీవోలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీడీవోల అధ్యక్షులు హెచ్ మహేష్ బాబు, ఎంపీడీవోలు వినయ్ కుమార్, డి.పాండు, కే రామకృష్ణ, హెచ్ .మహేష్ బాబు, అనురాధ, విజయలక్ష్మి, ఉషశ్రీ, పుష్పలీల, నరసింహులు, రాములు, విశ్వప్రసాద్, వెంకన్న గౌడ్, డానియల్, ఎంఏ కరీం, కె. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## కల్వకుంట్ల కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నవీన్ ముదిరాజ్



ఎమ్మెల్సీ కవితను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ వార్డ్ సభ్యులు నవీన్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 02)॥ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శామీర్ పేట మాజీ వార్డు సభ్యులు నవీన్ ముదిరాజ్ గురువారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కలిసిన వారిలో శ్రీకాంత్ గౌడ్, పవన్ ముదిరాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం సన్నిహిత వాతావరణంలో సాగింది.

## వెంకటరమణ హిల్స్ కాలనీ కమాన్ కూల్చివేత

● కమాన్ వద్ద కాలనీవాసుల ఆందోళన ● సొంత నిధులతో కమాన్ ఏర్పాటు చేసుకున్నామని అగ్రహం




వెంకటరమణ హిల్స్ కమాన్ కూల్చేయడంతో ఆందోళనకు దిగిన కాలనీవాసులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 02)॥ సొంత నిధులతో కాలనీ సూచిక కమాన్ ను ఏర్పాటు చేసుకుంటే రెవిన్యూ అధికారులు కూల్చడమేంటని వెంకటరమణ హిల్స్ కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.కాలనీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 3వ డివిజన్ లో నూతనంగా ఏర్పాటైన వెంకటరమణ హిల్స్ కాలనీ చిరునామా కొరకు సొంత నిధులతో ప్రధాన రహదారిపై కాలనీ సూచించే కమాన్ ను నిర్మించుకున్నామని తెలిపారు. రాజకీయ దురుద్దేశంతో కొంతమంది వ్యక్తులు అధికారులకు ఫిర్యాదు చేస్తే ఏమి అలోచించకుండా కనీసం నోటీస్ కూడా ఇవ్వకుండా కూల్చివేశారని తెలిపారు.మూడు నెలల నుండి నిర్మాణం జరుగుతున్నా పట్టించుకోని రెవిన్యూ అధికారులు ఒత్తిడిలకు తలొగ్గి కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్, కాలనీవాసులు పాల్గోన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం..

● మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 02)॥ సీఎంరిలీఫ్‌ఫండ్‌నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన యాదయ్య కు 1లక్ష 20వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ ఉప సర్పంచ్ చంద్ర భూపాల్ తో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ వైద్య సేవలకు నోచుకోని నిరుపేదలకుసీఎంరిలీఫ్‌ఫండ్‌ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బోయిని కృష్ణయ్య, నాయకులు మెంబర్ బాలకృష్ణయ్య, యువ నాయకులు సోమలింగం, ఉప్పు, వెంకటేష్, నవీన్, దాసరి అంజి, వెంకటరావు, సీనియర్ నాయకులు బందయ్య, జిల్లెల్ల పెంటయ్య, పడగల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02)ః తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన కొత్త పోస్టర్‌ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ పోస్టర్ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.

**పోస్టర్‌లో ముఖ్య సందేశాలు:**

1. చెత్తను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరుగుతుంది:ఇది శ్వాస సంబంధిత వ్యాధులు, హృదయ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.
2. ప్లాస్టిక్ కాలన వల్ల ప్రమాదకర రసాయనాలు విడుదలవుతాయి:డైయాక్సిన్, ఫ్యూరాన్స్ వంటి విష రసాయనాలు విడుదలై క్యాన్సర్ వంటి వ్యాధుల ముప్పును పెంచుతాయి.
3. గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలు:కార్బన్ డయాక్సైడ్, మీథేన్ వంటి వాయువుల కారణంగా భౌగోళిక ఉష్ణోగ్రతలు పెరిగి పర్యావరణానికి హాని జరుగుతుంది.

**కలెక్టర్ గౌతం పోట్రూ సూచనలు:** చెత్తను మరియు ప్లాస్టిక్‌ను కాల్చడాన్ని పూర్తిగా ఆపాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు స్వచ్ఛమైన పర్యావరణాన్ని కాపాడేందుకు ముందడుగు వేయాలని ఆయన సూచించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండూరు సత్తయ్య:రోజురోజుకు పెరుగుతున్న వాయు కాలుష్యం మన ఆరోగ్యానికి మరియు ప్రకృతికి తీవ్రమైన ముప్పును కలిగిస్తోంది. ఈ పోస్టర్ ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాము, అని ఆయన పేర్కొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ గౌతం పోట్రూ

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బండి శ్రీకర్ రెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 2)ః శామీర్ పేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీకర్ రెడ్డి గురువారం ఉదయం జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# సమాజశ్రేయస్సుకు పాత్రికేయుల సేవలు మరువలేనివి

### సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ ( జనవరి 02): ప్రజలు, ప్రభుత్వాలకు వారధిలా రాత్రింబవళ్ళు సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్న పాత్రికేయుల సేవలు మరువలేనివని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. వృత్తిధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తిస్తున్న పాత్రికేయుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు పత్రికల యాజమాన్యాలు ప్రాధాన్యతనివ్వాలని ఆయన కోరారు. నేటి దినపత్రిక సూర్య ఆమనగల్లు ఆర్.సి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం టాస్క్ ప్రధాన కార్యాలంలో సూర్య ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల రిపోర్టర్లతో కలిసి సి.ఓ.ఓ సుంకిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చీకటి కోణాలను వెలుగులోకి తెస్తూ నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందు ఉంచడంలో సూర్య దినపత్రిన అగ్రభాగాన ఉన్నదని ప్రశంసించారు. ఐక్యతా ఫౌండేషన్ సేవలు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాపంగా ప్రజలకు చేరవేయడానికి



సంపూర్ణ సహకారం అందిస్తున్న పాత్రికేయబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య ఆమనగల్లు మండల రిపోర్టర్ చంద్రశేఖర్, తలకొండపల్లి రిపోర్టర్ సి.హెచ్ తిరుపతి, మాడ్గుల రిపోర్టర్ ఆర్. నర్సింహ్మ, టాస్క్ కార్యాలయ ఉద్యోగులు శివ తదితరులు పాల్గొన్నారు.

# మీ సహకారం ఎంతో గొప్పది

### విద్య కోసం ఎంత చేసినా తక్కువే...

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు చెక్కును అందజేస్తున్న రియల్టర్ శ్రీధర్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 02) : ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణంలో పాలుపంచుకుంటున్న దాతల సహకారం మరువలేనిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి గాను తనవంతుగా సంజీవిని ప్రోడక్ట్ యజమాని, రియల్టర్ పత్తిపాటి శ్రీధర్ విరాళంగా 2 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందించారు. కళాశాల నిర్మాణానికి విరాళం అందజేసిన శ్రీదర్‌ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి మీడియాతో మాట్లాడుతూ విద్యకోససం ఎంత చేసినా తక్కువేనని, సమాజంలో మనం చేసే మంచి పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఎదేనా సాదించాలంటే ముందుగా దైర్యంగా అడుగు ముందుకు వేయాలని అన్నారు. మంచి పని కోసం అందరూ సహకరిస్తున్నారని, వారికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి శుభాకాంక్షల వెల్లువ

మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 02)ః
ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును బోడుప్పల్ మేయర్ అజయ్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ల బృందం మంత్రిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు బోడుప్పల్ 24వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ తెలియజేసారు. మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి బోడుప్పల్ కార్పొరేషన్ పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు పుల్లకడ్ల జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మంత్రి శ్రీధర్ బాబుకి శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్ అజయ్ కుమార్ బృందం

# యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

### చైర్ పర్సన్ హేమలతరాజుగౌడ్


డైరీ ఫార్మను ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ బరిగెల హేమలతరాజుగౌడ్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 2): యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని చైర్ పర్సన్ బరిగెల హేమలతరాజుగౌడ్ తెలిపారు.గురువారం తుక్కగూడ మున్సిపాలిటీ కేంద్రంలో డైరీ ఫార్మ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా హేమలతరాజుగౌడ్ మాట్లాడుతూ... స్వయం ఉపాధితో మరికొంత మందికి ఉపాధి కల్పించవచ్చని అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధి కోసం వ్యక్తిగత రుణాలను అందిస్తుందని వాటి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బావిలో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 02)ః ఓ వ్యక్తి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కరణ్ కోట్ గ్రామానికి చెందిన పోల్కంపల్లి నరేష్ మృతుడు (23) గత కొన్ని రోజులుగా కోడంగంటి రాములు దగ్గర బర్రెల కాపరిగా జీతం నుండి జీవనం కొనసాగిస్తున్నాడు. జీతం డబ్బులు వాడుకోవడంతో అన్న మందలిస్తాడని భయంతో బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. తన తమ్ముడు చావుకు ఎవరు కారకులు కాదని పోల్కంపల్లి లక్ష్మప్ప ఫిర్యాదులో పేర్కొన్నాడు. మృతుడు అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడి శవాన్ని బావిలో నుంచి తీసి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు పేర్కొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

- జిల్లా అభివృద్ధికి కలెక్టర్ గౌతం పోట్రూ


జిల్లా కలెక్టర్‌ను కలసి శుభాకాంక్షలు తెలుపుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 02)ః మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి గురువారం జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ గౌతం పోట్రూ నూతన సంవత్సర సందర్భంగా జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.


కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుచున్న లా ఆఫిసర్, డిఆర్వో

# గో హత్యలపై రాజీలేని పోరాటం : ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్ (జనవరి, 2): ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి గో రక్ష, భజరంగ్ దళ్ కార్యకర్తలు చేసిన ప్రయత్నం వివాదానికి దారితీసింది. ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రీయాస్, ఆయన అనుచరులు వీరంగం సృష్టించి, భజరంగ్ దళ్ కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించిన ఘటనపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. గోవుల అక్రమ రవాణాదారులపై భజరంగ్ దళ్ నేత పవన్ రెడ్డి బృందం చేస్తున్న కృషి ప్రశంసనీయమనీ అన్నారు. వారి ఉక్కు సంకల్పంపై ఎలాంటి దాడినీ సహించబోమని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో గో హత్యలపై సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఒక వర్గానికి అనుకూలంగా ప్రభుత్వాలు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. ఎంఐఎం నేతలు పోలీస్ స్టేషన్లలో గుండాయిజానికి పాల్పడటం ఎంత మాత్రం సహించేది కాదని, బీజేపీ దీన్ని తీవ్రంగా ఎదుర్కొంటుందని ఆయన చెప్పారు. హిందూ సమాజం గోమాతకు సంబంధించిన అంశాల్లో రాజీలేని పోరాటం చేస్తుందని, ఆ విషయంలో హిందువుల సహనాన్ని పరీక్షిస్తే పెద్ద ఎత్తున ప్రతిస్పందన ఉండబోతుందని హెచ్చరించారు. గోవుల అక్రమ రవాణాను అరికట్టడంలో పోలీసులు తమ బాధ్యతను నెరవేర్చడం కీలకమని, చట్టాన్ని అమలు చేయకుండా హిందూ సంఘాల కార్యకర్తలను వేధించడం మానుకోవాలని ఆయన కోరారు. హిందూ సమాజం తలపెట్టే పోరాటానికి అన్ని విధాలా మద్దతు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలను అడ్డుకోవడానికి కృషి చేస్తామని సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. గో రక్షణకు మద్దతుగా స్పందించిన హిందూ సమాజం, భజరంగ్ దళ్ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నాగారం మునిసిపల్‌లో నేడు రూ.90 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 2): నాగారం మునిసిపల్ 7వ వార్డు పరిధిలో శిల్పనగర్ పార్క్ కాంపౌండ్ వాల్, ప్రగతి ఎన్క్లేవ్ & సాయి నివాస్ కాలనీల సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనుల శంకుస్థాపనకు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరవుతున్నారు. ఈ కార్యక్రమం నేడు ఉదయం 11 గంటలకు శిల్పనగర్ పార్క్‌లో ప్రారంభం కానుంది. మొత్తం రూ.90 లక్షల వ్యయంతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు 7వ, కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ తెలిపారు.

## మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే
# అసమర్థ మల్లారెడ్డి గద్దె దిగాలి
### ● బీజేపీ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్ (జనవరి, 2): హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణలో భాగంగా షామీర్పేట మరియు మేడ్చల్ వరకు మెట్రో రైలు పొడగింపు అంశంపై జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మల్లారెడ్డి తన ఆస్తుల పరిరక్షణకు మాత్రమే పరిమితమై, ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం హేయనీయమని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధికి పట్టించుకోని మల్లారెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

మెట్రో రైలు షామీర్పేట, మేడ్చల్ వరకు విస్తరించడానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) రూపొందించాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పుడు, ఘట్కేసర్, కీసర ప్రాంతాలను విస్మరించడం దారుణమని తెలిపారు. 37 సాంకేతిక కళాశాలలు, పోచారం ఐటీ హబ్, ఫిర్జాదిగూడ, బోడుప్పల్ వంటి జంట మున్సిపాలిటీలు ఉన్న ఘట్కేసర్ ప్రాంతానికి మెట్రో సదుపాయం కల్పించడంపై మల్లారెడ్డి నిర్లక్ష్యంతో వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ఈసీఐఎల్ నుండి కీసరగుట్ట దేవాలయాల వరకు లక్షలాది భక్తులు ప్రయాణిస్తారు. ఈ మార్గానికి మెట్రో రైలును విస్తరించడంలో మల్లారెడ్డి పూర్తిగా విఫలమయ్యారని చెప్పారు. ఘట్కేసర్, కీసర ప్రాంతాల్లో మెట్రో రైలు విస్తరణపై చర్యలు తీసుకోవాలని, డీపీఆర్ రూపొందించడంలో స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

## పశువుల అక్రమ రవాణా అడ్డుకున్న గోరక్షకులు
### చోటు చేసుకున్న ఘర్షణ, ఒకరికి తీవ్ర గాయాలు

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 02):గోవుల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఓ వ్యక్తిపై దాడి జరిగిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఖురేషి అనే వ్యక్తి బీబీనగర్ కొండమడుగు నుండి అంబర్పేట్ కు పశువులను తరలిస్తుండగా ఘట్కేసర్ లో గోరక్షకులు అడ్డుకోగా ఖురేషి తో పాటు మరికొందరు గోరక్షకులపై ఎదురుదాడికి దిగగా దాడిలో ఖురేష్ కి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎంఐఎం ఎమ్మెల్సీ రహమత్ ఖాద్రి ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ చేరుకొని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు . ఈ మేరకు పవన్ రెడ్డి, వినయ్ తో పాటు మరి కొంతమంది పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.



జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, అసిస్టెంట్ పిఆర్ఓ ప్రభాకర్, టి ఎస్ ఎస్ కళాకారులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 02)ః

## 14 మంది ఎంఎల్‌ఎచ్‌పిలకు నియమాక పత్రాలు అందజేసిన డిఎం ఎచ్‌ఓ డా. వెంకట రమణ



నియమాకం అయిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించిన అధికారులు

వికారాబాద్ మేజర్‌న్యూస్ (డిసెంబర్ 02)ః నూతనంగా 14 మంది నియమితులైన ఎంఎల్‌ఎచ్‌పి అభ్యర్థులకు నియమాక పత్రాలు అందజేయడం జరిగిందని వికారాబాద్ జిల్లా డిఎం ఎచ్‌ఓ డా. వెంకట రమణ పేర్కొన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అభ్యర్థులకు కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ ప్రకారము నూతనంగా నియమితులైన 14 మంది ఎంఎల్‌ఎచ్‌పి అభ్యర్థులకు నియమాక పత్రాలు అందించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ ఎచ్‌ఓ డా. జీవరాజ్, డాక్టర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వాహనాన్ని తప్పించబోయి వ్యక్తికి తీవ్రగాయాయి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 02)ః ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బైక్ పైనున్న వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన కుల్కచర్ల మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి... గురువారం కుల్కచర్ల మండలం సాల్వీడు గ్రామానికి చెందిన చీపిరి అంజిలయ్య కుల్కచర్ల నుండి సాల్వీడు గ్రామానికి వెల్తున్న క్రమంలో పాంబండ దేవాలయ ప్రాంతంలో ఎదురుగా కారు వస్తుండటంతో కారును తప్పించబోయి రొడ్డుపక్కకు వెళ్ళడంతో క్రిందపడి తీవ్రగాయాలైయ్యాయి. గమనించిన చుట్టుప్రక్కల వారు 108కి సమాచారాన్ని అందించగా ఘటనాస్థలికి చేరుకున్న ఈఎంటీ వినోద్, పైలట్ నారయణలు భాధితున్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. మెరుగైన వైద్యం నిమిత్తం అతన్ని నగరంలోని నిమ్స్ తరలించినట్లు సమాచారం. ఈ విషయమై తమకు ఎలాంటి పిర్యాదు అందలేదని పోలీసులు పెర్కొన్నారు.

# మాజీ ఉప సర్పంచ్ ఉప్పరి వెంకటయ్యను పరామర్శించిన చీఫ్ విప్ మహేందర్ రెడ్డి



వెంకటయ్యను పరామర్శిస్తున్న ఎమహేందర్‌రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (జనవరి 02)ః మండలం పరిధిలోని అగ్గనూర్ గ్రామనికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఉప్పరి వెంకటయ్య అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని దక్కన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉప్పరి వెంకటయ్యను తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. అగ్గనూరుకు చెందిన వెంకటయ్య గత రాత్రి తీవ్ర బీపీ తో ఆసుపత్రిలో చేరిన నేపథ్యంలో యలాల్ సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి,యాదప్ప,తదితరుల సమాచారంతో అటాహుటిన ఆసుపత్రికి చేరుకొని ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కుమారుడు సంతోష్,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారికీ మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలకు మహేందర్ రెడ్డి సూచించారు.

# లబ్ధిదారులకు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి



చెక్కును అందజేస్తున్న పట్నం మహేందర్ రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (జనవరి 02)ః మండలం పరిధిలోని జక్కేపల్లి గ్రామనికి చెందిన బిచ్చప్పకు హైదరాబాద్ నివాసంలో రూ.60వేలు సీఎం సహాయనిధి నుంచి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో జక్కేపల్లి మాజీ సర్పంచ్ యదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియుటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 02)ః మండల పిఆర్టియు టీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీ. క్రిష్ణ రెడ్డి యాలాల మండల శాఖ అధ్యక్షులు,సీహెచ్ రాములు ప్రధాన కార్యదర్శి మొగులయ్య,మహేష్ కుమార్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుప్రభాకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శులు, రమేష్ కుమార్ జిల్లా బాధ్యులు వెంకటయ్య మండల అసోసియేట్ సభ్యులు, గులాబ్ సింగ్ జిల్లా మీడియా కన్వీనర్,కార్యవర్గ సభ్యులు ప్రాథమిక సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కళాశాల సెక్యూరిటీ గార్డుపై దాడి
### ● విచారణలో పోలీసులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 02)ః విశ్వవిశ్వాని కళాశాల సెక్యూరిటీ గార్డు షేక్ షరీఫ్‌పై గుర్తు తెలియని దుండగులు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం, జనవరి 1వ తేదీ రాత్రి, నలుపు రంగు కారు లో వచ్చిన ఇద్దరు వ్యక్తులు గేటు తెరవాలని డిమాండ్ చేశారు. కాలేజీ సమయం ముగిసిందని చెప్పిన షరీఫ్ పై కర్రలతో కొట్టి, కారు తాళంతో గాయపరిచారు.గాయపడిన షరీఫ్‌ను 108 అంబులెన్స్ ద్వారా తూముకుంట ఆర్ఎక్స్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి

**మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**





కడ్తాల్, మేజర్ న్యూస్ (జనవరి 02): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గ్రామీణ పేదల ఇబ్బందులను గుర్తించి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ , ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినంధణీయమని వారు కొనియాడారు.కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ , ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ప్రారంభానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉప్పల అఖిల్ బృందం, కామినేని హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ జడ్ పిటీసి దశరథ్ నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ , మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని రూ.6 వేల నుండి రూ.10 వేలకు పెంచడం హర్షనీయం

**★ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్**

మహేశ్వరం, మేజర్ న్యూస్ (జనవరి 2): గతంలో 6 వేల రూపాయలున్న పిఎం కిసాన్ సమ్మాన్ నిధిని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నూతన సంవ త్సర కానుకగా 10 వేల రూపా యలకు పెంచటం హర్శనీయం అని రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్ హర్షంవ్యక్తం చేశారు. గురువారం ఆయన ప్రకటనలోతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ప్రధానికి ఉన్న గౌరవానికి ఇది నిదర్శనం అని అన్నారు. కేంద్రం ప్రభుత్వ రైతులకు ఎరువుల ధరలను తగ్గించి మరోసారి రైతుల పక్షాన నిల్చుందని అన్నారు. కొంత మంది కావాలని రైతులకు వ్యతిరేఖంగా కేంద్రం పనిచేస్తుందని పని గట్టుకుని ప్రచారం చేస్తున్నారని ఇది వారికి చెంప పెట్టని అన్నారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పధకాలను రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తుందని ఆయన అన్నారు. దేశం కోసం పని చేసే రైతులకు సైనికులకు ప్రధాని మోడి అండగా ఉంటారని తెలిపారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్శం వ్యక్తం చేశారు.



## నవ యువ యూత్‌క్లబ్ 23 వ వార్షికోత్సవ వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 02) : నవయువ యూత్‌క్లబ్ నిరంతరం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు. నవ యువ యూత్‌క్లబ్ 23 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బుద్వేల్ శ్రీరామ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి నవ యువ యూత్‌క్లబ్ కృషి చేయడం జరుగుతుందని వివరించారు. నవ యువ యూత్ క్లబ్ నిరంతరం సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతను ఇస్తుందని వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాల ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, రాజు, కే.కృష్ణారెడ్డి, కిషోర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

**విద్యుత్ ఎఈ ఎం. వెంకటయ్య**

బాలాపూర్ మేజర్ న్యూస్ ( జనవరి 02): బాలాపూర్ పరిధిలోని కొన్ని ప్రాంతాలలో శుక్రవారం ఉదయం రెండు గంటల 30 నిమిషాల నుండి 5 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అందుకు వినియోగదారులు సహకరించాలని లెనిన్ నగర్ ఎ ఈ వెంకటయ్య కోరారు. 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో జనప్రియ నగర్ ఫీడర్ బడంగ్పేట్ ఫీడర్ లెనిన్ నగర్ డబల్ బెడ్రూమ్స్ భీష్మా నగర్ అయ్యంగారి బేకరీ ఏరియా ద్వారకా భవన్ అయోధ్య నగర్ ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ జనప్రియ మహానగర్ లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

## ఉరేసుకొని యువకుడి మృతి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 02) : కడుపునొప్పి భరించలేక ఓ యువకుడు మృతి చెందిన ఘటన గురువారం మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన కావలి ప్రవీణ్ (20) అనే యువకుడు కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఉదయం 12 గంటలకు తమ వ్యవసాయ పొలం వద్ద పశువుల పాకలో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఉదయం మేకలను మేపడానికి వెళ్లిన మృతుని తండ్రి తన కుమారుడు పశువుల పాకలో తాడుకు వేలాడుతూ కనిపించడంతో గట్టిగా కేకలు వేయడంతో పక్క పొలం రైతులు వచ్చి చూడగా అప్పటికే ప్రవీణ్ మృతి చెందాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్

యాచారం, మేజర్ న్యూస్ (జనవరి 2 ): నూతన సంవత్సర సూర్య దినపత్రిక క్యాలెండర్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి నంది వనపర్తి లో సూర్య క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... మండల ప్రజలకు, సూర్య పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సూర్య క్యాలెండర్ ప్రత్యేకమైన ప్రింటింగ్ తో ఆకర్షణీయంగా ఉంటుందని, అన్ని క్యాలెండర్లోకెళ్ళ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించిందని తెలిపారు. మండల ప్రజలు ఈ ఏడు అభివృద్ధి దిశలో పయనించాలని, పంటలు బాగా పండి రైతులు వృద్ధి చెందాలని, యువత విద్యా ఉపాధి రంగాల్లో రాణించాలని అన్నారు.

## అయ్యప్ప నామ స్మరణతో మారుమోగిన ఇరుముడి పూజలు





కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 02): అయ్యప్ప నామ స్మరణతో ఇరుముడి, మహపడి పూజలు వైభవంగా నిర్వహించారు. మండలంలోని బాచుపల్లిలో 41 రోజులు దీక్షలు నిర్వహించిన అయ్యప్ప స్వాములు గురువారం ముకుందా చారీ గురుస్వామి అమృత హస్తాలతో ఇరుముడులు కట్టుకుని శబరిమల యత్ర బయలు దేరారు. ఎగిరశెట్టి నరేష్ అన్న ప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలోఅయ్యప్ప మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

★కొత్తూరులో ఏ.కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి పూజ, మహపడి పూజ వైభవంగా నిర్వహించారు. 41 రోజులు అయ్యప్ప సన్నిదానం సహకరించిన తోకల నర్సింహా గౌడ్, కర్నాటి శ్రవణ్ గౌడ్, అంబటి దేవేందర్, కాసోజు సతీష్ చారీ, కర్నాటి నర్సింహ, పల్లే సతీష్ గౌడ్‌లకు అయ్యప్ప స్వాములు శాలువాతో సన్మానించి స్వామి ఆశీస్సులు అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇరుముడులతో బయలు దేరుతున్న స్వాములకు ఊరేగింపుతో పంపించారు.

## ఎమ్మెల్యే హరీష్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 02 ): 2025 నూతన సంవత్సరం సందర్భంగా బిఆర్ఎస్ మైనారిటి సినియర్ లీడర్ ఆరిప్, గుట్టమీద నరేందర్, గొరుకంటి విఠల్ కలిసి గురువారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కార్తిక్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 02 ): 2025 నూతన సంవత్సరం సందర్భంగా బిఆర్ఎస్ మైనారిటి సినియర్ లీడర్ ఆరిప్, గుట్టమీద నరేందర్, గొరుకంటి విఠల్ కలిసి గురువారం బిఆర్ఎస్ యువ నాయకులు కార్తిక్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తదితరులు పాల్గొన్నారు.

## బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 02) : నూతన సంవ త్సర వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కొడకల్ల నాగేందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్‌నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను కలిసి సన్మానించారు.



7 గేటు దూకి హాస్టల్ ప్రాంగణంలోకి వెళ్తున్న ఏబీవీపీ సెంట్రల్ కమిటీ సభ్యురాలు ఝాన్సీ



హాస్టల్ ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థినులు



# వి వాంట్ జస్టిస్

**● సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల బాలికల హాస్టల్ వద్ద ఉద్రిక్తత ● విద్యార్థినులు బాత్రూంలో ఉండగా వీడియో తీశారంటూ ఆందోళన ● విద్యార్థి సంఘాలు బాలికల హాస్టల్ ముందు బైఠాయింపు ● కళాశాలకు వ్యతిరేకంగా నినాదాలు ● హాస్టల్ వార్డెన్ ప్రీతిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన ● ఏడు మంది వ్యక్తులపై కేసు నమోదు : ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి**

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 2) :మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గ్రామంలో గల సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల బాలికల హాస్టల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఐటీ విద్యార్థినిలు బాత్రూంలో ఉండగా ఆ కళాశాల చెందిన సిబ్బంది ఒకరు వీడియో తీశారంటూ విద్యార్థి సంఘాల నేతలు, ఆ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆందోళనకు దిగారు. కళాశాల గర్ల్స్ హాస్టల్ ముందు బైఠాయించి కళాశాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాదాపు 500 మంది విద్యార్థులు ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కళాశాల యాజమాన్యం రావాలి అంటూ ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకులతో పాటు విద్యార్థులు, విద్యార్థినిలు నినాదాలు చేయడంతో ఆ ప్రాంతమంత దద్దరిల్లింది. విద్యార్థి సంఘాలు సీఎంఆర్ సెట్ ఇంజనీరింగ్ కళాశాలపై దాడి చేసి కళాశాలలో ఉన్న టీవీ, అద్దాలు, ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. చివరకు మేడ్చల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణలు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని శాంతింపజేశారు. ఏడుగురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ సీఎంఆర్ కళాశాలలో విద్యార్థినిలకు రక్షణ లేకుండా పోతుందని, హాస్టల్ గదిలోని బాత్రూంలో స్నానం చేస్తుండగా సీఎంఆర్ కళాశాలకు చెందిన (బీహార్ రాష్ట్రానికి) సిబ్బంది వీడియో తీయడం ఏంటి అంటూ ప్రశ్నించారు. రూ.లక్షల్లో ఫీజులు తీసుకుంటూ విద్యార్థినులకు రక్షణ కల్పించక పోవడం సిగ్గుచేటన్నారు.



బుధవారం రాత్రి స్కూటీపై తప్పించుకుని వెళ్లిపోయిన హాస్టల్ వార్డెన్ ప్రీతి

**గురువారం కొనసాగిన ఆందోళన :** సీఎంఆర్ కళాశాల బాలికల హాస్టల్ లో బుధవారం సాయంత్రం ప్రారంభమైన ఆందోళన గురువారం రాత్రి సుమారు ఎనిమిది గంటల వరకు కొనసాగింది. విద్యార్థినిలకు మద్దతుగా ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ, బిజెపి నాయకులు ఆందోళనకు దిగారు. హాస్టల్ వార్డెన్ ప్రీతిని పిలిపించాలని జోరుగా నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు.





విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధ్వంసమైన కళాశాల బోర్డు

## ఏడు మంది వ్యక్తులపై కేసు నమోదు : ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి



సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న హాస్టల్ విద్యార్థినులు బాత్రూంలో ఉండగా వీడియోలు తీసిన ఘటన విషయం సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు ఆరోపణలు చేస్తున్నట్లుగా అనుమానాలకు అవకాశం ఉందని, విద్యార్థినులు వాడే బాత్రూం పక్కనే పని చేసేవారి వసతి రూములు ఉండడం పలు అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. అయితే విద్యార్థినిలు ఆరోపించే విధంగా వీడియోలు ఉన్నట్లు ఆధారాలు లేవని, బాత్రూం వద్ద కదులుతున్నట్టు షాడో(నీడ) కనిపించడంతో విద్యార్థినిలు ఆందోళనకు గురయ్యారని దీంతో వారు వీడియోలు తీసి ఉంటారని విద్యార్థినిలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గతంలో సైతం ఇదేవిధంగా వీడియోలు తీసారేమోనని విద్యార్థినిలు అనుమానాలు వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ ఘటనపై అన్ని కోణాలలో విచారణ చేస్తున్నామని ముఖ్యంగా విద్యార్థినుల ఆరోపణల ప్రకారం బాత్రూం విండో పైన ఉన్న ఫింగర్ ప్రింట్ లను సైతం స్వాధీనం చేసుకున్నమని పేర్కొన్నారు. అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తిస్తామని, ఏమైనా వీడియోలు డిలీట్ అయి ఉంటే కళాశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రాత్రి ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకోగా, మరుసటి రోజు హాస్టల్ వార్డెన్ ప్రీతిని మరో వ్యక్తిని అదుపులో తీసుకున్నామని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



5 హాస్టల్ ముందు ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు



కళాశాల ముందు ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకుడు రాథోడ్ సంతోష్

## మున్సిపల్ సిబ్బందికి క్రిస్మస్, నూతన సంవత్సర సత్కారం

కీసర, మేజర్ న్యూస్ (జనవరి,2): ఈస్ట్ గాంధీనగర్ కాలనీలో కల్వరి గ్రేస్ చర్చ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య, వాటర్ వర్క్స్, మరియు వీధిలైట్లు నిర్వహణ సిబ్బందికి క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా దుప్పట్లు, స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న 15వ వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, “మున్సిపల్ సిబ్బంది కష్టపడి పనిచేస్తూ పారిశుధ్యం, శుభ్రతను కొనసాగిస్తున్నారు. వారి కృషి మన సమాజం అభివృద్ధికి కీలకమైంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు వారికి మరింత ప్రోత్సాహం కలిగిస్తాయి. పేదలకు చేయూతనిచ్చే దృక్పథంతో గాబ్రియేల్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రశంసనీయమైనది,” అని పేర్కొన్నారు. కల్వరి గ్రేస్ చర్చ్ నిర్వాహకులు గాబ్రియేల్ ప్రతి ఏడాది పేదలకు మరియు అవసరమైనవారికి సహాయం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి వంకోజూ శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మున్సిపల్ సిబ్బందిలో ఆనందం నింపింది.



## రాజకీయ నాయకులతో తహసీల్దార్ సమావేశం

కొడంగల్, జనవరి 3 (మేజర్ న్యూస్): కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ ఎస్ఎస్ఆర్-2025 ఓటరు జాబితాపై రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 6న ఎస్ఎస్ఆర్ -2025 తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని వివరించారు. సమావేశంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అనిత, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




రాజకీయ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్